శుక్ర వారం
27-10-2023
సంపుటి - 08,
సంచిక - 372
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

రైతుబంధు పాతరేసే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి : మంత్రి కెటీఆర్

హైదరాబాద్,అక్టోబర్ 26 (సమ సమాజం): రైతుబంధు పథకానికి పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్?కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మంత్రి కేటీఆర్ అన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రైతుబంధును నిలిపివేయాలంటూ ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శించారు. 'ఇంటింటికి

4వ పేజీలో...

రూ.22,303 కోట్ల ఎరువుల సబ్సిడీకి కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ,అక్టోబర్ 26 (సమ సమాజం): కేంద్ర ప్రభుత్వం 202324 రబీ పంటకాలానికి ఎరువులపై సబ్సి డీని ఖరారు చేసింది. ఫాస్ఫేటిక్, పొటాసిక్ (పికె) ఏరువులపై రూ 22,303 కోట్ల సబ్సిడీని కల్పించే నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో రబీ సీజన్‌కు పంటలకు వేసే బలవర్ధక ఎరువులపై తగ్గింపు ధరల స బ్సిడీ కొనసాగుతుందని ఇప్పుడు ప్రధానమైన భూసార పోషకం డిఎపి బ్యాగుకు రూ 1350కి విక్ర యించడం కొనసాగుతుందని కేబినెట్ భేటీ తరువాత

4వ పేజీలో...

బిజెపి నుంచి పెరుగుతున్న నిష్క్రమణలు

- రాజగోపాల్ తరవాత మరి కొందరు అంటూ ప్రచారం
- కమలదళంలో కానరాని ఎన్నికల ఉత్సాహం
- జనసేనతో పొత్తు గాడిన పెడుతుందా అన్న అనుమానం

హైదరాబాద్/న్యూఢిల్లీ,అక్టోబర్ 26 (సమ సమాజం): బిజెపి నుంచి ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పార్టీలో ఎంతో ఉత్సాహంగా చేరారో అంతే కసితో బయటకు వెళ్లిపోతున్నారు. తాజాగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా పార్టీని వీడారు. ఆయన బాటలో మరికొందరు పార్టీని వీడుతారన్న ప్రచారం ఉంది. బిఆర్ఎస్‌కు బిజెపి ప్రత్యామ్నాయం కాదన్న ఒకేఒక్క కారణంతో వీరు పార్టీని వీడుతున్నారు. బిజెపిలో చేరి బిఆర్ఎస్ అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలన్న ఆశతో వచ్చిన వారికి, బిజెపి తీరు అశనిపాతంలా మారింది. బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతల వలసలు ఉండేవని గుర్తుచేసుకుంటున్నారు. బండి సంజయ్‌ని పక్కన పెట్టాక.. నిష్క్రమణలు పెరుగుతున్నాయని చెబుతు న్నారు. ఇప్పటికే మాజీ మంత్రి చంద్రశేఖర్, సీనియర్ నేతలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డితోపాటు.. పలువురు

4వ పేజీలో...

బిఆర్ఎస్‌వి నీచమైన రాజకీయాలు : ఈటల రాజేందర్

సిద్దిపేట,అక్టోబర్ 26 (సమ సమాజం): బీఆర్ఎస్‌ది నీచమైన కల్చర్ అని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. గురువారం వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యా సరస్వతి ఆలయాన్ని ఈటెల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన మీటింగులు తాను ఏర్పాటు

4వ పేజీలో...

కేసీఆర్ దమ్ము ఏంటో దేశమంతా చూసింది

పూటకో పార్టీ మారే వాళ్లకు సిద్ధాంతాలు ఉండవు

- ఉపఎన్నిక ఫలితమే రిపీట్ కావాలి
- 50 ఏళ్లుగా ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించని కాంగ్రెస్
- పదేళ్లలో మిషన్ భగీరథతో ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాం
- డబ్బు మదంతో పనిచేసే వాళ్లకు బుద్ధి చెప్పాలి
- 24 గంటల కరెంటు ఇస్తున్నది ఎవరో ప్రజలు గమనించాలి
- కర్ణాటకలో అప్పుడే కరెంటు కష్టాలు మొదలయ్యాయి
- మునుగోడు బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ విమర్శలు
- కొత్తగా చూపాల్సిన అవసరం లేదు
- రైతు బంధు అనే పథకానికి ఆద్యుడు కేసీఆర్
- రైతుబంధును దశలవారీగా రూ.16 వేలకు పెంచుతాం
- 24 ఏళ్ల క్రితమే ఒంటరిగానే ప్రయాణం ప్రారంభించా
- అచ్చంపేట నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరు ఇస్తాం
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై 109 కేసులు
- ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్‌కు పేరు వస్తుందనే అడ్డంకులు
- ఎవరు గెలిస్తే.. తెలంగాణ ముందుకు వెళ్తుందో వారినే గెలిపించాలి
- ధరణితో 15 నిమిషాల్లో భూములు రిజిస్ట్రేషన్
- ధరణి రద్దు చేస్తే.. మళ్లీ దళారుల రాజ్యమే
- అచ్చంపేటలో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- వలసల వనపర్తి..వరిపంటల వనపర్తిగా మారింది
- వలసలు..కరెంట్ కోతలు లేకుండా నిర్మూలించాం
- గత పదేళ్లలో బాధ్యతగా తెలంగాణను అభివృద్ధి చేశాం
- ఉన్న తెలంగాణ ఆగం చేసిందే కాంగ్రెస్
- మళ్లీ వారిని నమ్ముకుంటే సమస్యలు కొనితెచ్చుకున్నట్లే
- వనపర్తి ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్ హెచ్చరిక

4వ పేజీలో...

కర్ణాటకలో ప్రముఖుల మెడకు 'పులిగోరు' ఉచ్చు

బెంగళూరు, అక్టోబర్ 26 (సమ సమాజం): కర్ణాటకలోని పలువురు ప్రముఖులను ఇప్పుడు 'పులిగోరు' వెం టాడుతోంది. పులిగోరు ధరించారన్న కారణంతో బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్న వర్తుర్ సంతోష్‌ను ఇటీవల అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన అనంతరం పులిగోర్లు ధరించిన పలువురి ప్రముఖుల వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. దీంతో వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

4వ పేజీలో...

మజ్లిస్ పోటీ చేసే స్థానాలపై ఉత్కంఠ

- కాంగ్రెస్‌కు నష్టం చేసేలా ఎంఐఎం ప్లాన్
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చ
- రాజకీయాల్లోకి వస్తోన్న అక్బర్ కొడుకు

హైదరాబాద్,అక్టోబర్ 26 (సమ సమాజం): బిజెపికి బి టీమ్‌గా పలు రాష్ట్రాల్లో పోటీ చేస్తోందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న మజ్లిస్ తెలంగాణలో అనుసరించబోయే వ్యూహం ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మజ్లిస్ పార్టీ ఆసవాయితీకి భిన్నంగా హైదరాబాద్ దాటి

4వ పేజీలో...

బిఆర్ఎస్‌కు మరో షాక్

ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి పార్టీకి రాజీనామా

హైదరాబాద్,అక్టోబర్ 26 (సమ సమాజం): బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఎమ్మెల్సీ పార్టీకి షాక్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సీఎం కేసీఆర్ కు దామోదర్ రెడ్డి పంపించారు. స్థానిక సమస్యలు పట్టించుకోక పోవడం వల్లే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

పాఠ్య పుస్తకాలలో ఇక ఇండియా ఉండదు!



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26 (సమ సమాజం): పాఠ్యపుస్తకాల్లో ఇక ఇండియా స్థానంలో భారత్ అని వాడాలని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) నియమించిన ఉన్న తస్థాయి కమిటీ సిఫార్సు చేసింది. 'అన్ని తరగతుల పాఠ్యపుస్తకాల్లో భారత్ పేరును వినియోగిం చాలని ఏకగ్రీవంగా తీర్మానించాం. దీంతో పాటు.. ప్రాచీన చరిత్రను 'క్లాసిక్ హిస్టరీ' పేరుతో విద్యా ర్థులకు బోధించాలని సిఫార్సు చేశాం' అని కమిటీ ఛైర్మన్ ఇసాక్ పేర్కొన్నారు. 'భారత్ పేరు.. పురాతనమైంది. ఏడువేల సంవత్సరాల క్రితం విష్ణుపురాణం లాంటి ప్రాచీన గ్రంథాల్లో 'భారత్' ప్రస్తావన ఉంది' అని చెప్పారు. అయితే ఈ సిఫార్సులపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్ దినేశ్ ప్రసాద్ సకలానీ తెలిపారు. ఇటీవల జీ20 సమావేశాల సందర్భంగా ఆహ్వాన పత్రాల్లో

4వ పేజీలో...

ఓట్ల కోసం కాంగ్రెస్ నీచరాజకీయాలు

- రైతుల పొట్టకొట్టడానికి సిద్ధం
- కాంగ్రెస్‌ను నమ్మితే రాష్ట్ర అభివృద్ధి గంగలో : ఎంఎల్‌సి కవిత

నిజామాబాద్, అక్టోబర్ 26 (సమ సమాజం): నాలుగు ఓట్ల కోసం ప్రజల కడుపు కొట్టే నీచమైన దుర్మార్గానికి కాంగ్రెస్ తెరలేపింది అని కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ రాజకీయ సుస్థిరత సాధించింది.. రాజకీయ సుస్థిరత లోపిస్తే మన అవకాశాలు ఎత్తుకుపోయే అవకాశం ఉంటదన్నారు. ఐటీ డెవలప్‌మెంట్‌లో బెంగళూరును క్రాస్ చేశామన్నారు. రాష్ట్రానికి ఐటీ హబ్‌లు వచ్చాయి.. ఇండస్ట్రీయల్ జోన్లు కూడా వస్తున్నాయని తెలిపారు. తెలంగాణను పట్టణీకరణ చేస్తున్నాం. కాంగ్రెస్ ఆరోపణలు చూస్తే వాళ్ల అభద్రతా భావం కనిస్పిస్తుంది. అందుకే సంక్షేమ పథకాలు ఆపే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరుట్లలో ఓడిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు

4వ పేజీలో...

ప్రపంచ కప్‌లో మరో ఆసక్తికరపోరు

లక్నో వేదికగా తలపడనున్న భారత్, ఇంగ్లాండ్

లక్నో,అక్టోబర్ 26 (సమ సమాజం): వన్డే ప్రపంచకప్ 2023లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. ఈ ఆదివారం లక్నో వేదికగా జరిగే మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. మరోవైపు ఘోర పరాజయాలతో చతికిలపడిన ఇంగ్లండ్‌కు సెమీస్ రేసులో నిలవాలంటే ప్రతీ మ్యాచ్ గెలవడం ముఖ్యం. ఈ క్రమంలోనే

4వ పేజీలో...

గృహిణికి ఏటా రూ.10 వేలు.. రూ.500కే గ్యాస్ సిలిండర్

జైపుర్, అక్టోబర్ 26 (సమ సమాజం): రాజస్థాన్‌లో అధికారం నిలబెట్టుకోవటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ హామీల వర్షం కురిపిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలోని దాదాపు 1.05 కోట్ల కుటుంబాలకు రూ.500కు వంటగ్యాస్ సరఫరా చేస్తామని, ప్రతి ఇంట్లో కుటుంబపెద్దగా ఉన్న మహిళకు ఏడాదికి రూ.10 వేలు చొప్పున గౌరవ వేతనంగా ఇస్తామని గహ్లోత్ ప్రకటించారు. ఝున్ ఝునూలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో ఆయన మాట్లాడుతూ.. 'గృహలక్ష్మి గ్యారెంటీ' పథకంలో భాగంగా మహిళలకు రూ.10 వేల మొత్తాన్ని వాయిదా పద్ధతుల్లో చెల్లిస్తామన్నారు.

వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు తథ్యం : తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్,అక్టోబర్ 26 (సమ సమాజం): వచ్చే శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయం సాధించడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదఎ అన్నారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి తలసానికి ఇంటింటా మంగళ హారతులు పట్టి, శాలువాలతో సత్కరించి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు. సనత్ నగర్‌ను గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి చేశామన్నారు. మురుగు నీరు, తాగు నీరు సమస్యలు తీర్చామని చెప్పారు. అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్ నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి. మరింత అభివృద్ధి కోసం అత్యధిక మెజార్టీతో తనని గెపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి వణికిన ఆఫ్ఘనిస్తాన్!



కాబూల్, అక్టోబర్ 26 (సమ సమాజం): ఆఫ్ఘనిస్థాన్ లో మరోసారి భూమి కంపించింది. గురువారం తెల్లవా రుజామున 1.09 గంటలకు అఎ÷-గాన్‌లో భూకంపం వచ్చింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా న మోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 150 కిలోమీటర్ల లోతు లో కదలికలు సంభవించాయని వెల్లడించింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివ రాలు ఇంకా తెలియరాలేదు. కాగా, అఎ÷-గానిస్థాన్‌లో గత రెండు వారాల్లో భూకంపం రావడం ఇది నాలుగోసారి. ఇటీవల హెరాత్ ప్రావిన్సులో సంభవించిన భూకంపం వల్ల 4వేల మందికిపైగా చనిపో యారు. అక్టోబర్ 15న 5.4 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఈ నెల 13న 4.6 తీవ్రతతో, 11వ తేదీన 6.1 తీవ్రతతో మరోసారి భూకంపం వచ్చింది. ఇక గతవారం వచ్చిన భారీభూకంపం వల్ల 4 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో జనాలు గాయపడ్డారు. భూకంపం ధాటికి 20 గ్రామాల్లో 1983 ఇండ్లు నేలమట్టమయ్యాయని అఎ÷-గానిస్థాన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖ ప్రకటించింది.

ఆ వార్తలు అన్నీ అబద్ధాలు

నేను ఏ పార్టీలో చేరడం లేదు : డికే అరుణ

హైదరాబాద్,అక్టోబర్ 26 (సమ సమాజం): కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు వస్తున్న వార్తలను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై గురువారం డీకే అరుణ్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని మైండ్ గేమ్ ఆడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ జాతీయ నాయకత్వం తనను గుర్తించి జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చిందని, మోడీ నాయకత్వంలో పని చేయడానికి అదృష్టం ఉండాలని అన్నారు. కనీసం తన స్పందన తీసుకోకుండా వార్తా కథనాలు రాయడం సరైంది కాదని మండిపడ్డారు. తన రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించాల్సిన హక్కు మీడియాకు ఎవరు ఇచ్చారంటూ కాంగ్రెస్‌లో తన చేరికపై దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలను ప్రశ్నించారు. తనపై దుష్ప్రచారం చేసిన మీడియా సంస్థలపై పరువు నష్టం దావా వేస్తానని డీకే అరుణ హెచ్చరించారు.

ఇండో- అమెరికన్ శాస్త్రవేత్తలకు అమెరికా పురస్కారాలు



వాషింగ్టన్, అక్టోబర్ 26 (సమ సమాజం): శాస్త్ర సాంకేతిక రంగంలో విశేష కృషి చేసినందుకుగానూ ఇద్దరు భారతీయ అమెరికన్ శాస్త్రవేత్తలను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అత్యున్నత పురస్కారాలతో గౌరవించారు. వైట్‌హౌస్ నేషనల్ మెడల్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేషన్ అవార్డుతో ప్రొఫెసర్ అశోక్ గాడ్గిల్‌ను బైడెన్ సత్కరించారు. గాడ్గిల్ ప్రస్తుతం యూసీ బెర్కెలీ విశ్వవిద్యాలయం లో సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ విభాగంలో పదవీ విరమణ అనంతరం కూడా ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు. చవకగా సురక్షిత తాగునీరును ఉత్పత్తి చేయడం, విద్యుత్తును ఆదా చేసే స్టవ్‌లు, బల్బుల రూపకల్పనలో ఆయన విశేష కృషి చేశారు. బాంబే విశ్వవిద్యాలయం, ఐఐటీ కాన్పుర్‌ల నుంచి భౌతికశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసిన గాడ్గిల్.. యూసీ బెర్కెలీ నుంచి పీహెచ్ డీ పట్టా పొందారు. ఆయన పరిశోధనా ఫలాలు 10 కోట్లకుపైగా ప్రజలకు మేలు చేశాయని వైట్‌హౌస్ పేర్కొంది. రో భారతీయ అమెరికన్ శాస్త్రవేత్త సుబ్రా సురేశ్‌కు నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కా రం లభించింది. భారత్‌లో జన్మించిన సురేశ్ 25 ఏళ్లు వచ్చేటప్పటికే మెకానికల్ ఇంజినీరి గ్‌లో డిగ్రీ, మాస్టర్స్, పీహెచ్‌డీలను పూర్తి చేశారు. అనంతరం 1956లో అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యా లయంలో ప్రొఫెసర్‌గా చేరి, పదేళ్లకే నేషనల్ సైన్స్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. తద్వారా ఆ పదవి చేపట్టిన తొలి ఆసియన్ అమెరికన్‌గా రికార్డులకెక్కారు. మెటీరియల్ సైన్స్‌లో ఆయన చేసిన కృషికిగానూ నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారాన్ని అందుకున్నారు.

రైతులు, దళిత వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ : గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 26 (సమ సమాజం):కాంగ్రెస్ పార్టీ రైతులు, దళితుల వ్యతిరేక పార్టీ అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయానికి రైతు బంధు పథకం అమలు చేస్తుంటే వారి అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డ, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాణిక్యం ఠాక్రే ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం అంటే ఏంటో, రైతుల కష్టాలు ఏమిటో అస్సలు తెలియదన్నారు. ఇక దళితుల అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని దళిత బంధు పథకాన్ని కూడా నిలుపుదల చేయాలని కాంగ్రెస్ నేతలు పిర్యాదు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రైతులు, దళితుల వ్యతిరేక పార్టీ అని స్పష్టంగా అర్థమవుతోందని పేర్కొన్నారు.రైతులకు ఇచ్చే 24 గంటల కరెంట్, మిషన్ భగీరథ నీళ్లని కూడా ఆపేయాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదులు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీ రామారక్ష అని చెప్పారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చే బూటకపు హామీలను నమ్మి ఆ పార్టీకి ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతిపాలు అవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలకు తగిన బుద్ధి చెప్పాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేకి అనటానికి ఇంతకంటే నిదర్శనం అవసరం లేదు : నిరంజన్‌రెడ్డి

నిర్మల్,అక్టోబర్ 26 (సమ సమాజం): రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో కాంగ్రెస్ రైతు వ్యతిరేఖ పార్టీ అనిమరోసారి రుజువైందని అటవీ, పర్యావరణ, శాఖ మంత్రిఇంద్రకరణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని, తెలంగాణ రైతాంగం, తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి అని కోరారు. జిల్లాలోని శాస్త్రినగర్‌లో గల క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ? ఈసీకి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. రైతాంగానికి నష్టం చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతుబంధుపై అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎప్పటిలాగే ప్రభుత్వం యాసంగి పంట సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తుందని తెలిపారు. రైతుబంధును ఆపాలని కాంగ్రెస్ పార్టీ చూడటం సరైందని కాదని వ్యాఖ్యానించారు.

చిక్‌బళ్లాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం... 12 మంది మృతి

చిక్‌బళ్లాపూర్,అక్టోబర్ 26 (సమ సమాజం): కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం చిక్‌బళ్లాపూర్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి ఆగిఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 12 మంది మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందినవారిగా గుర్తించారు. గోరంట్ల నుంచి కర్ణాటకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దుర్మార్గం : మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, అక్టోబర్ 26 (సమ సమాజం): రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ఠ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ రద్దుల పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ చర్యల పై ప్రజలు ఉద్యమించాలన్నారు. కాంగ్రెస్ తీరు ఉచిత విద్యుత్, మిషన్ భగీరథను కూడా ఆపేలా ఉందన్నారు. కేసీఆర్ పథకాలు ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు అడుగుతున్నారనే భయం పట్టుకుందన్నారు. కర్ణాటకలో ఏకంగా కరెంట్ కోసం సబ్ స్టేషన్లలో మొసళ్లు వదిలే దుస్థితి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ పద్దుల పార్టీ కాదు రద్దుల పార్టీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ మ్యాన్ ఫిక్సింగ్ రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని ఎదగనీయకుండా చేయాలని కాంగ్రెస్, బీజేపీలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేసే పార్టీని ప్రజలు గుర్తించాలి. బీజేపీ పాలనలో పెనం నుంచి పొయ్యిలో పడ్డ చందంగా దేశ ప్రజల పరిస్థితి మారిందన్నారు. ఈసీకి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. గ్రామాల్లో ఆ పార్టీ అభ్యర్థులను నిలదీయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

గాజాలో వరదలై పారుతున్న కన్నీళ్లు!

టెల్ అవీవ్, అక్టోబర్ 26 (సమ సమాజం): ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులతో దద్దరిల్లుతున్న గాజా స్ట్రిప్‌లో పరిస్థితులు మరింత దయనీయంగా మారుతున్నాయి. ప్రధానంగా ఇంధన కొరత వల్ల సహాయక చర్యలు ఎక్కడివక్కడే నిలిచిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ లేకపోవడంతో వాహనాలు మూలనపడ్డాయి. క్షిపణుల దాడుల్లో ధ్వంసమైన భవనాల శిథిలాలను తొలగించే అవకాశం లేకుండా పోయింది. వాటికింద చిక్కుకుపోయిన మృతదేహాలు కుళ్లిపోతున్నాయి. మరోవైపు ఇంధన కొరత వ ల్ల ఆసుపత్రుల్లో జనరేటర్లు పనిచేయడం లేదు. డాక్టర్లు శస్త్రచికిత్సలు ఆపేస్తున్నారు. క్షతగాత్రులకు కనీస వైద్య సేవలు కూడా అందడం లేదు. ఫలితంగా మృతుల సంఖ్య పెరిగిపోతోంది. నిత్యం పదు ల సంఖ్యలో మృతదేహాలు ఆసుపత్రుల నుంచి శ్మశానాలకు చేరుతున్నాయి. ఈ పరిణామాలపై ఐక్య రాజ్యసమితి అనుబంధ సంస్థ 'యూఎన్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనియన్ రెఫ్యూజీస్' ఆందోళన వ్యక్తం చేసింది. గాజాకు ఇంధన సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని ఇజ్రాయెల్‌కు విజ్ఞప్తి చేసిం ది. ఇంధనం సరఫరా చేయకపోతే గాజాలో సహాయక చర్యలు అతిత్వరలో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని వెల్లడించింది. ఇక, గాజా జనాభా 23 లక్షలు కాగా, యుద్ధం ప్రారంభమైన తర్వాత వీరిలో 14 లక్షల మంది నిరాశ్ర యులయ్యారు. దాదాపు 6 లక్షల మంది ఐక్యరాజ్యసమితి సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతు న్నారు. ఈజిప్టు సరిహద్దు నుంచి ఆహారం, నిత్యావసరాలను గాజాకు చేరవేసేందుకు ఇజ్రాయెల్ ఇ టీవల అనుమతి ఇచ్చింది. దాంతో కొన్ని వాహనాలు గాజాకు చేరుకున్నాయి. పరిమి తంగా అందు బాటులోకి వచ్చిన ఆహారం, నిత్యావసర సామగ్రిని రేషనింగ్ విధానంలో పాలస్తీనియ న్లకు సరఫరా చేస్తున్నారు. ఇంధన కొరత మాత్రం తీరడం లేదు. ఎట్టిపరిస్థితుల్లోనూ పెట్రోల్, డీజిల్‌ను గాజాలోకి అనుమతించే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ సైన్యం తెగేసి చెబుతోంది. కాగా, యూఎన్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనియన్ రెఫ్యూజీస్' ప్రస్తుతం గాజాలో సహాయక చర్యల్లో నిమగ్నమైంది. క్షతగాత్రులకు వైద్య సేవలు అందిస్తోంది. విద్యుత్ లేక, పెట్రోల్, డీజిల్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇకపై క్షతగాత్రులకు సేవలందించే పరిస్థితి లేదని చెబుతోంది. ఆహార ధాన్యాలు పంపిణీ చేయడానికి కూడా వాహనాలకు ఇంధనం లేదని పేర్కొంటోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము పూర్తిగా చేతులెత్తేయడం తప్ప చేసేదేమీ లేదని 'యూఎన్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనియన్ రెఫ్యూజీస్' అధికార ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. గాజాలోని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మూడింట రెండొంతులు ఇప్పటికే మూతపడ్డాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. మరోవైపు, ఇజ్రాయెల్- హమాస్ మధ్య మొదలైన యుద్ధం మధ్యప్రాచ్యంలో అగ్గి రాజేస్తోంది. హమాస్‌కు ఆయుధాలు, ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలిచేవారిని వదిలిపెట్టబోమని ఇజ్రాయెల్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. హమాస్‌కు సిరియా ప్రభుత్వం మద్దతు పలుకుతుండడంతో రగిలిపోతున్న ఇజ్రాయెల్ సైన్యం బుధవారం దక్షిణ సిరియాలోని సైనిక శిబిరాలపై వైమానిక దాడు లు ప్రారంభించింది. బాంబుల వర్షం కురిపించింది. ఈ ఘటనలో 8 మంది సిరియా సైనికులు ప్రాణా లు కోల్పోయారు. సిరియా నుంచి తమపై రాకెట్ దాడులు జరుగుతుండడంతో తిప్పికొట్టామని, వైమానిక దాడులు చేసి సిరియా సైనిక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. అయితే, ఇజ్రాయెల్ సైన్యం దూకుడు పెంచిన నేపథ్యంలో లెబనాన్‌కు చెందిన హెజ్బొల్లా ముఖ్య నేత హసన్ నస్రల్లా హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ అగ్రనాయకులతో సమావేశమయ్యా రు. తాజా పరిణామాల గురించి చర్చించినట్లు సమాచారం. ఇజ్రాయెల్ సైన్యంపై హమాస్, హెజ్బొల్లా, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ సంస్థలు కలిసి పోరాడే సూచనలు కనిపిస్తున్నాయి. గాజాపై భూతల దాడులకు దిగితే తగిన మీకు గుణపాఠం నేర్పుతామంటూ ఇజ్రాయెల్‌ను హెజ్బొ ల్లా హెచ్చరించింది. హమాస్‌కు ఇరాన్ సాయం అందిస్తోందని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ చెప్పారు. ఇరాన్‌లోని మిలిటెంట్ సంస్థలు ఇరాక్, యెమెన్, లెబనాన్ భూభాగల నంచి ఇజ్రాయెల్ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని, వాటిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇక, హమాస్ చెర నుంచి బందీల విడుదల విషయానికొస్తే.. సానుకూల పరిణామాలు చూడొచ్చని ఖతార్ ప్రధానమంత్రి షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ అల్థానీ చెప్పారు. ఖతార్ మధ్యవర్తి త్వంతో ఇప్పటికే నలుగురు బందీలు విడుదలైన సంగతి తెలిసిందే. మిగిలినవారిని సైతం విడుదల చేసేలా హమాస్‌తో సంప్రదింపులు జరుగుతున్నాయని ఖతార్ ప్రధానమంత్రి తెలిపారు. బందీల విడుదలకు చొరవ చూపుతున్న ఖతార్ ప్రభుత్వానికి ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మండలి అధినేత టాగీ హనెగ్బీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలావుంటే, బుధవారం జరిగిన దాడుల్లో గాజాలో 750 మందికిపైగా జనం మృతిచెందారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటిదాకా గాజాలో 5,791 మందికిపైగా మరణించారని, 16,297 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య శాఖ తాజాగా ప్రకటించింది. గాజాలోని మృతుల్లో 2,300 మంది మైనర్లు ఉన్నారని వెల్లడించింది. వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ దాడుల్లో 96 మంది పాలస్తీనియన్లు బలయ్యారు. 1,650 మంది తీవ్రంగా గాయపడ్డారు.

భారత్‌లోనే అత్యధిక నిరుద్యోగం



న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (సమ సమాజం): కేంద్రంలోని మోదీ సర్కారు పాలనలో భారత్ అన్ని రంగాల్లో నూ తిరోగమనం చెందుతున్నది. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ అట్టడుగున నిలిచినట్లు ఇటీవలి నివేదికలో వెల్లడైన విషయం తెలిసిందే. పొరుగుదేశాలతో పోలిస్తే భారత యువతలో నిరుద్యోగిత రేటు అధికంగా ఉన్నట్టు ప్రపంచబ్యాంకు నివేదిక వెల్లడించింది. భారత్‌తో పోలిస్తే పాకిస్థాన్, బంగ్లా దేశ్, భూటాన్‌లో పరిస్థితులు మెరుగ్గా ఉన్నట్టు పేర్కొన్నది. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యని 15-34 ఏండ్ల వయస్కుల్లో సుమారు 36 శాతం మంది అభిప్రాయపడ్డారు. లోక్‌నీతి-సీఎస్‌డీఎస్ సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

అయ్యో గ్యాస్ ధర ఎక్కువైందా..? మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్ నగర్ ,అక్టోబర్ 26 (సమ సమాజం): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలకొండలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం ఉదయం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాలనీలోని ఓ ఇంటికి వెళ్లగా అక్కడ ఆసక్తికరమైన సంఘటన జరిగింది. పాలకొండకు చెందిన తిరుపతమ్మ ఇంటికి వెళ్లగా ఆమె కట్టెల పొయ్యిపై వేడివేడిగా జొన్న రొట్టెలు చేస్తూ కనిపించింది. అయ్యో తిరుపతమ్మ గ్యాస్ ధర ఎక్కువైందని కట్టెల పొయ్యి మీద చేస్తున్నావా.. మోదీ పెంచిన గ్యాస్ ధరను మేం భరించి మీకు భారం తగ్గించనున్నాం. జనవరి నుంచి రూ. 400లకే సిలిండర్ ఇచ్చి మీకు కట్టెల పొయ్యి నుంచి విముక్తి కల్పిస్తామని మంత్రి అన్నారు. మంత్రి కొద్ది సేపు రొట్టెలను పెనంపై కాల్చి సాయం చేశారు. ఉదయమే ఇంటికి వచ్చిన మంత్రికి తిరుపతమ్మ వేడివేడి రొట్టెలు అందించగా.. మంత్రి వాటిని తింటూ ఆమెతో మాట్లాడారు. తాము తెలంగాణ ప్రభుత్వం ద్వారా అనేక పథకాలను లబ్ధి పొందామని తిరుపతమ్మ మంత్రికి తెలిపింది. కచ్చితంగా తాము కారు గుర్తుకే ఓటేస్తామని పేర్కొంది. ఒక్క తమ ఇంటికే రైతుబంధు, రైతు రుణమాఫీ, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ వస్తున్నదని తెలిపింది. 24 గంటల ఉచిత కరెంటు వల్ల సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నామని వివరించింది. 2014కు ముందు ట్యాంకర్?తో నీళ్ళు వచ్చేవని, తాగునీళ్ల కోసం గొడవపడే పరిస్థితి ఉండేదని, బలమున్నోళ్లకే నీళ్లు దొరికేవని వాపోయింది. ఇప్పుడు ఆనాటి కష్టాలన్నీ సమిసిపోయాయని, ఇంటికే నేరుగా నల్లా ద్వారా మంచినీళ్లు వస్తున్నాయని ఎంతో సంతోషంగా జీవిస్తున్నామని పేర్కొంది. సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్?కు తాము అండగా ఉంటామని తెలిపింది. భవిష్యత్తులోనూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొని అక్కడి నుంచి ప్రచారానికి బయలుదేరారు.

కేరళ గబ్బిల్లాల్లో నిపా వైరస్ లక్షణాలు!

తిరువనంతపురం, అక్టోబర్ 26 (సమ సమాజం): కేరళలోని కోజికోడ్ జిల్లాను గత నెలలో నిపా వైరస్ భయపెట్టిన ఘటన మరువకముందే వయనాడ్ జిల్లాల్లోని గబ్బిల్లాల్లో నిపా వైరస్ పాజిటివ్ లక్షణా లున్నట్టు వెల్లడైంది. ఐసీఎంఆర్ జరిపిన పరీక్షల్లో ఈ విషయం వెల్లడైందని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ తెలిపారు. 'రోగులను పరీక్షించేటప్పుడు ఏ చిన్న అనుమానం వచ్చినా డాక్టర్లు జాగ్రత్త వహించాలి' అని ఆమె కోరారు. నిపా వైరస్ లక్షణాల వల్ల గత నెలలో కేరళలో ఇద్దరు రోగులు చనిపోయినట్టు డాక్టర్లు భావించారు.

దళితసంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం

మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో బిగాల

నిజామాబాద్, అక్టోబర్ 26 (సమ సమాజం): మాదిగల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ బిగాల అన్నారు. దళితుల సంక్షేమాన్ని దృష్టి పెట్టుకునే దళితబంధు అమలు చేస్తున్నామని అన్నారు. జనార్దన్ గార్డెన్స్‌లో నిర్వహించిన మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. దళితులు ఆర్థికంగా వృద్ధి సాధించాలని దళితబంధు అమలు చేస్తున్నాం. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలని స్థాపించి దళితులకు నాణ్యమైన విద్యని ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విదేశాల్లో చదువుకొనే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు డా.బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిజామాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఇందులో వారిపాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని అన్నారు. నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందలన్నా ,సంక్షేమం పథకాలు అమలు కావాలన్నా కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, కార్పొరేటర్లు కంపల్లి ఉమ, బట్టు రాఘవేందర్, మాజీ కార్పొరేటర్ కనకం సుధ, మాదిగ సంఘం నాయకులు సిద్ధి రాములు, దండు శేఖర్, మందమరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టింది

- రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దారుణం
- రైతులంతా కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం
- మీడియా సమావేశంలో హరీష్ రావు హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 26 (సమ సమాజం): కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఉన్న వ్యతిరేకతను మరోసారి చాటుకుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. రైతుబందు పథకం అనేది కొత్త పథకం కాదని.. అలాంటిది ఈ సమయంలో దాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు.రైతుబందు పొందిన 69 లక్షల రైతులు కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడతారని హెచ్చరించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇప్పటిదాకా రూ.75 వేల కోట్లను రైతులకు రైతుబంధు ద్వారా ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు రైతుల నుంచి పన్ను కట్టించుకుంటే.. కేసీఆర్ రైతులకు డబ్బులు పంచారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏం చెప్పినా ప్రజలు ఓట్లు వేయరు. 69 లక్షల మంది రైతులు కేసీఆర్ కు అనుకూలంగా ఉన్నారు. రైతు బంధు తరహాలోనే పెన్షన్లు, కేసీఆర్ కిట్ కూడా అపమంటారేమో అనిపిస్తోంది. రైతుల జోలికి వస్తే కబర్దార్ అని హెచ్చరిస్తున్నా. డిపాజిట్లు గల్లంతు చేస్తామని హెచ్చరిస్తున్నాము. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. కర్ణాటక ప్రజలు కొడంగల్, గద్వాల్ లో కరెంట్ విషయంలో ఆందోళన చేశారు. కర్ణాటకలో మూడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదు. కేసీఆర్ పాలనలో నాణ్యమైన కరెంట్ ఇస్తూ ఎరువులు కూడా అందిస్తున్నాం. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతు బందు కేసీఆర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు శత్రువుగా మారింది. రేపు కాంగ్రెస్ పార్టీ వస్తే రైతు బంధుకు రాం రాం చెబుతారు. కేవలం మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తారు. 11సార్లు కాంగ్రెస్ కు అధికారం ఇస్తే ఒక్క పైసా ఇవ్వలేదు. మాకు రెండు సార్లు అవకాశం ఇస్తే 11 సార్లు రైతు బంధు ఇచ్చాము. ఒక నెల రోజులు కాంగ్రెస్ కుట్రలతో పథకాలు ఆగినా మళ్ళీ మేం అధికారంలోకి రాగానే ఇస్తాం. రైతు రుణమాఫీ కోసం ఎన్నికల సంఘానికి లేఖ రాశామని అన్నారు. రైతుబంధు ఆపాలని ఈసీకి ఫిర్యాదు చేయడం రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేస్తోందని.. మరోమారు కాంగ్రెస్ రైతుల పట్ల వ్యతిరేకతను చాటుకుందని మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తలకిందులు తపస్సు చేసినా రైతుబంధు లబ్దిదారులు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. అందుకే రైతుల మీద కక్ష పెంచుకున్నారని.. రైతుబంధు ఆపాలని అంటున్నారని మండిపడ్డారు. రైతుల జోలికి వస్తే కబర్దార్ అంటూ కాంగ్రెస్‌ను హెచ్చరించారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ లేఖ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ తమని ఆగం చేసిందని కర్ణాటక రైతులు మొత్తుకుంటున్నారన్నారు. మూడు గంటల కరెంట్ చాలని పీసీసీ ప్రెసిడెంట్ అంటున్నారని.. కాంగ్రెస్ రైతుబంధు ఆపాలని కుట్ర చేస్తోందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతుబంధు ఇచ్చిన నేత కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇది రైతుల పట్ల కేసీఆర్‌కు ఉన్న కమిట్‌మెంట్ అని అన్నారు. ఈసీకి కాంగ్రెస్ ఇచ్చిన లేఖను వాపస్ తీసుకోవాలని.. తెలంగాణ రైతులకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.

వలస కూలీలకు మృతి చెందడం బాధాకరం : నారా లోకేశ్

అమరావతి, అక్టోబర్ 26 (సమ సమాజం): వలస కార్మికుల మృతి బాధాకరమని.. పెద్దమనసుతో ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పొట్టకూటి కోసం పొరుగురాష్ట్రానికి వెళ్తున్న శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లకు చెందిన 12మంది వలస కూలీలు బెంగుళూరు మార్గమధ్యలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన లోకేష్.. వలస కూలీల మృతి తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతి చెందిన వారంతా రెక్కాడితేగానీ డొక్కాడని వ్యవసాయ కూలీలే కావడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నారా లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పెద్ద మనసుతో మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ అన్నారు.

28న చంద్రగ్రహణం

దుర్గమ్మ ఆలయం మూసివేత

విజయవాడ, అక్టోబర్ 26 (సమ సమాజం): రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 28న కనకదుర్గమ్మ ఆలయాన్ని మూసివేయనున్నారు. ఆగమశాస్త్ర ప్రకారం 28న సాయంత్రం 6:30 గంటలకు అమ్మవారి ప్రధానాలయంతో పాటు ఇతర ఉపాలయాలకు కవాట బంధనం చేయనున్నారు. 28న శనివారం సాయంత్రం అమ్మవారికి ప్రదోష కాల హారతులు నిర్వహించిన అనంతరం సాయత్రం 6:30 గంటలకు కవాట బంధనం చేయనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం నిర్వహించే నిత్య పల్లకి సేవ నిలిపివేయనున్నారు. గ్రహణకాలం అనంతరం 29న ఆదివారం ఉదయం 3:00లకు అమ్మవారి ప్రధానాలయంతో పాటు ఉప ఆలయాలను కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకాలు నిర్వహించనున్నారు. 29న ఉదయం 9:00 గంటలకు భక్తులకు అమ్మవారి దర్శనానికి అనుమతి ఇవ్వనున్నారు. 29 తెల్లవారుజామున నిర్వహించే ఆర్జిత సేవలు, సుప్రభాతం, వస్త్రం సేవ మరియు ఖడ్గమలార్చన నిలివేయనుండగా.. గ్రహణకాలం అనంతరం అన్ని ఆర్జితసేవలు యధావిధిగా జరుగనున్నాయి.

బీఆర్ఎస్ కుటుంబ సభ్యులే నా బలం..బలగం

వారి అండదండలతోనే బాల్కొండ అభివృద్ధి ● పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి వేముల

నిజామాబాద్,అక్టోబర్ 26 (సమ సమాజం): బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులే నా బలం..బలగం అని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు.కార్యకర్తలే తనకు ఎల్లప్పుడూ వెన్నంటి నిలిచారన్నారు. ఎవరు అడగకున్నా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి, గ్రామాలకు డబుల్ రోడ్లు వేశానని తెలిపారు. గ్రౌండ్ లెవల్ బాగుందని, మెజారిటీ కోసమే తాపత్రయమని, ప్రతిపక్ష పార్టిల్లో ఉన్నా కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన వారిని సైతం ఓట్లు అడిగి వేయించే ప్రయత్నం చేయాలని సూచించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త ఒక కేసీఆర్, ఒక ప్రశాంత్ రెడ్డి కావాలన్నారు. రైతు బంధు,దళిత బంధు ఆపాలని ఈసీకి లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక వైఖరికి నిరసనగా విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బాల్కొండ నియోజకవర్గాన్ని మంత్రి ప్రశాంత్ రెడ్డి బంగారు కొండగా మార్చారని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కొనియాడారు. మారుమూల ప్రాంతాలకు సైతం డబుల్ రోడ్లు వేసిన ఘనత ప్రశాంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఇంత మంచి మనసున్న నాయకుడు దొరకడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గం ఏర్లట్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం తాళ్ళరాంపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ..తనకు 31 గ్రామాలతో ఉన్న మండలాన్ని చేయడానికి నాలుగేండ్లు పట్టిందని కానీ, ప్రశాంత్ రెడ్డి ఏడు గ్రామాలతో ఏర్లట్ల మండలాన్ని ఏర్పాటు చేసి, ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి పక్షాల డిపాజిట్లు గల్లంతే అని 70 నుంచి 80వేల మెజారిటీతో ప్రశాంత్ రెడ్డి హ్యాట్రిక్ గెలుపు ఖాయమయ్యిందని, కార్యకర్తలు కొంచెం గట్టిగా కష్ట పడితే లక్ష మెజారిటీ తథ్యమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన ప్రతి గడపకు వెళ్లి ఓటు అడగాలని కార్యకర్తలకు సూచించారు.

సంక్షేమ పథకాలే గెలుపునిస్తాయి : ధాస్యం విజయభాస్కర్

వరంగల్, అక్టోబర్ 26 (సమ సమాజం): రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించబోతున్నదని చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ భట్టుపల్లిలో నిర్వహించే ప్రజా దీవెన సభ ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సభలు నిర్వహించి,10 ఏండ్లలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. 80 వేల మందితో ప్రజా దీవెన సభను ఏర్పాటు చేస్తున్నారని, ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పథకాల గురించి విమర్శించే అర్హత ప్రతిపక్ష పార్టీలకు లేవన్నారు. అభివృద్ధి పథకాల గురించి రాష్ట్రాల్లో అమలుపరిచే విషయంలో ఫెయిల్ అయిందని విమర్శించారు. అమలుకు సాధ్యం కాని పథకాలతో కాంగ్రెస్ పార్టీ దగా చేస్తుందని మండిపడ్డారు. తనకు అధిక మెజారిటీ ఇచ్చి, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, డిసిసిబి చైర్మన్ మార్నెని, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌రంగంలో భారీ స్కాంలు

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి,అక్టోబర్ 26 (సమ సమాజం): విద్యుత్ రంగంలో జగన్ ప్రభుత్వం భారీ స్కాంలకు పాల్పడుతోందంటూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పవర్ సెక్టారులో స్కాంలో సీక్వెల్‌ను ప్రభుత్వం తెర లేపిందని తెలిపారు. పవర్ స్కాంలని పార్టులు పార్టులుగా బయట పెడతామన్నామన్నారు. రూ.7 వేల కోట్ల స్మార్ట్ మీటర్ల కుంభకోణాన్ని తాము బయటపెట్టామని సోమిరెడ్డి తెలిపారు. స్మార్ట్ మీటర్ల కుంభకోణంపై హైకోర్టులో పిల్ వేశానని త్వరలో విచారణకు రాబోతోందన్నారు. అరబిందో.. షిర్డీ సాయి అనేవి జగన్‌కు దత్తపుత్రులు అని పేర్కొన్నారు. ఈ రెండు సంస్థలకు పుట్టిన విష పుత్రిక ఇండో సోల్ సంస్థ అని సోమిరెడ్డి తెలిపారు. "ఇండోసోల్ ప్రాజెక్టుకు సోలార్ ప్రాజెక్టులు కట్టబెడుతున్నారు. విద్యుత్ రంగంలో భారీ ఎత్తున ట్రాన్స్ ఫార్మర్ల కుంభకోణం జరిగింది. వివిధ కెపాసిటీలతో ఉన్న ఒక్కో ట్రాన్సఫార్మరులోనే రూ.1 లక్ష నుంచి రూ.8 లక్షల వరకూ దోపిడీ జరిగింది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ట్రాన్సఫార్మర్ల కంటే చాలా అధిక మొత్తంలో ఏపీలో ధరలు ఉన్నాయి. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో దాదాపు 62 శాతం మేర ఆర్డర్లు షిర్డీ సాయి సంస్థకే వెళ్తున్నాయి. షిర్డీ సాయి సంస్థకు నాసిరకం ట్రాన్సఫార్మర్ల సరఫరా చేస్తోందనే అంశంపై గత ప్రభుత్వం పెనాల్టీ విధించింది. గత ప్రభుత్వం విధించిన ఆ పెనాల్టీని జగన్ ప్రభుత్వం రద్దు చేసింది.పెనాల్టీ రద్దు వెనుక మరో స్కాం ఉంది. పవర్ స్కాం పార్ట్-2లో మరిన్ని వివరాలు బయటపెడతా. దీన్ని వదిలి పెట్టేదే లేదు.. స్మార్ట్ మీటర్ల కుంభకోణంపై ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించాం.. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తాం. ప్రతి ఒక్కరూ ఆధారపడే విద్యుత్ రంగంలో భారీ దోపిడీనా..? ఈ స్కాంల వల్లే పేదలపై విద్యుత్ భారం" అని సోమిరెడ్డి పేర్కొన్నారు.

అమెరికాలో కాల్పులు 22 మంది మృతి

వాషింగ్టన్, అక్టోబర్ 26 (సమ సమాజం): అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. మైనే రాష్ట్రంలోని లెవిస్టన్‌లో దుండగులు జరిపిన మాస్ షూటింగ్‌లో 22 మంది మరణించారు. మరో 60 మందికిపైగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వా త ఈ దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడిన వారికోసం గాలిస్తున్నామని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు విరోధి

అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ ● ఈసీకి ఫిర్యాదుతో మరోసారి రుజువైంది

ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్పదు ● ఇంటింటికీ మంచినీళ్లు నిలిపేయాలని ఫిర్యాదు చేస్తారేమో

24 గంటల కరెంటు కూడా ఆపేయమంటారేమో ● అందులో కూడా కేసీఆరే కనిపిస్తారు కదా

కాంగ్రెస్‌పై మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు ● కాంగ్రెస్ రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టాలి ● బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 26 (సమ సమాజం): మంత్రి కే తారక రామారావు కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేయడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్పదంటూ పేర్కొన్నారు. 'రైతుబంధు' నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేయడంపై సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ ద్వారా విమర్శలు గుప్పించారు. ఇంటింటికీ మంచినీళ్లు, 24 గంటల కరెంటు కూడా ఆపేయమంటారేమో? అందులో కూడా కేసీఆరే కనిపిస్తారు కదా? అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కుట్రను తెలంగాణ రైతులు సహించరు. అన్నదాతల పొట్టకొట్టే కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ రైతులు భరించరు అంటూ కేటీఆర్ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అంటేనే.. రైతు విరోధి .. అని మరోసారి రుజువైపోయింది. అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్.. కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది.. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నారు. తెలంగాణ రైతులకు కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక 3 గంటల మోసానికి తెర తీశారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.. అంటూ మంత్రి కేటీఆర్ ట్విట్లర్ లో రాశారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధు అపాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, రైతులను ఆగం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికే కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని కేవలం అక్కసుతో ఆపేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే 11సార్లు పంట సీజన్లకు అనుగుణంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. కానీ కాంగ్రెస్ ఎన్నికల కోడ్ పేరు చెప్పి రైతులకు సహాయం ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇలా కోడ్ పేరుచెప్పి ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటికి మంచినీళ్లు.. 24 గంటల కరెంటును కూడా ఆపెయ్యమంటరా..? అని ప్రశ్నించారు. మరీ అన్ని సంక్షేమ పథకాల్లో కూడా కేసీఆరే కనిపిస్తడు కదా? దీంతో అన్ని పథకాలను కాంగ్రెస్ ఆపాలంటుందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే%్రా% రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందని, అన్నదాతల పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరని హెచ్చరించారు. అన్నదాతల పొట్టకొట్టే.. కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలను ప్రజలు కట్ చేయడం పక్కా అన్నారు కేటీఆర్. ఇప్పటికే.. నమ్మి ఓటేసిన పాపానికి.. కర్ణాటక రైతులను కాంగ్రెస్ పార్టీ అరిగోస పెడుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రైతులకు.. కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారన్నారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసేలా ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

కొడాలి నాని నాలుకకు వాతలు పెడతాం : ప్రత్తిపాటి పుల్లారావు

పల్నాడు, అక్టోబర్ 26 (సమ సమాజం): గుట్కా, మట్కా, క్యాసినో బ్యాచ్‌లకు ఏం తెలుసు చంద్రబాబు గొప్పతనం అంటూ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ జగన్ మెచ్చుకోలు, పదవుల కోసం కొడాలి ఇష్టానుసారం వాగుతున్నారని మండిపడ్డారు. మతిభ్రమించిన కొడాలి నానిని పిచ్చాస్పత్రికి తరలించాలన్నారు. ఎందరో మహానుభావులు పుట్టిన గుడివాడ గడ్డపై చెడబుట్టారంటూ వ్యాఖ్యలు చేశారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు కొడాలి మాట్లాడుతున్నారన్నారు. కొడాలి నాని బూతు పురాణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ ఉందని ఆరోపించారు. చంద్రబాబు కుటుంబంపై పిచ్చి ప్రేలాపనలు పేలితే సహించేది లేదని.. త్వరలోనే కొడాలి నాని నాలుకకు వాతలు పెడతామని హెచ్చరించారు. అసెంబ్లీలో భువనేశ్వరమ్మపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ మరిచిపోలేదని ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

ప్రపంచ కప్‌లో మరో ఆసక్తికరపోరు

(మొదటి పేజీ తరువాయి) టీమిండియాను ఓడించి తమ జైత్రయాత్రను కొనసాగించాలని ఆ జట్టు భావిస్తోంది. దాంతో ఇరు జట్ల మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. ఇక న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు దూరమైన హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా హార్దిక్ పాండ్యా చీలమండకు గాయమైంది. దాంతో అతను ఎన్‌సీఏకు వెళ్లి చికిత్స తీసుకున్నాడు. పాండ్యా గైర్హాజరీలో సూర్యకుమార్ యాదవ్, మహమ్మద్ షమీ బరిలోకి దిగారు. పాండ్యా గైర్హాజరీలో టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్‌తో పాటు బ్యాటింగ్ డెప్త్ లేకుండా పోయింది. షమీ కోసం శార్దూల్ ఠాకూర్‌ను తప్పించాల్సి వచ్చింది. మహమ్మద్ షమీ ఐదు వికెట్లతో సత్తా చాటినా.. ఆరో బౌలింగ్ ఆప్షన్ లేకపోవడం రోహిత్‌కు ఇబ్బంది అయ్యింది. హార్దిక్ రీఎంట్రీ ఇవ్వనుండటంతో సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడనుంది. ఐదు వికెట్లతో సత్తా చాటిన షమీని పక్కనపెట్టడం రోహిత్‌కు సమస్యగా మారింది. లక్నో పిచ్ నెమ్మదిగా ఉండనున్న నేపథ్యంలో ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో ఆడుతుందా? లేక పేసర్‌తో బరిలోకి దిగుతుందా? అనేది చూడాలి. పిచ్ కండిషన్స్‌పై ఈ నిర్ణయం ఆధారపడి ఉంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్ అవసరమైతే అశ్విన్ తుది జట్టులోకి వస్తాడు. పేసర్‌తోనే ఆడాల్సి వస్తే మాత్రం షమీనే కొనసాగిం చనున్నారు. బ్యాటింగ్ డెప్త్ లేకుండానే బరిలోకి దిగే అవకాశం ఉంది. హార్దిక్ కోలుకోకపోతే మాత్రం.. సూర్యనే కొనసాగనున్నాడు. మిగతా జట్టులో పెద్దగా మార్పులు ఉండే అవకాశం లేదు. వరల్డ్ కప్ టోర్నీలో జోరుగా ముందుకు సాగాలంటే ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలవడం భారత్‌కు చాలా కీలకం. ఇప్పుడు అతను లేకపోవడంతో జట్టుకు మూడు పెద్ద సమస్యలు వచ్చాయి. భారత్ ఆడే మిగతా మ్యాచుల్లో ఇంగ్లండ్ మ్యాచ్ టఫ్ అని చెప్పాలి. ఇలాంటి మ్యాచులో గెలవాలంటే జట్టులో బ్యాలెన్స్ చాలా ముఖ్యం. టీమిండియాలో ఆ బ్యాలెన్స్ చక్కగా మెయింటైన్ చేయాలంటే పాండ్యా ఎంతో కీలకం. ఇప్పుడు అతను లేకపోవడంతో టీం బ్యాలెన్స్ దెబ్బతినేలా ఉంది. కివీస్‌పై షమీ చెలరేగడంతో ఈ లోపం ఎవరికీ కనిపించ లేదు. మళ్లీ అలాంటి ప్రదర్శననే షమీ నుంచి ఆశించడం అతిశయోక్తి అవుతుంది. ఇక పాండ్యా స్థానంలో జట్టులోకొచ్చిన సూర్యకుమార్ యాదవ్ న్యూజిల్యాండ్‌పై పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అటు బ్యాటింగ్‌లో అనవసరమైన పరుగు కోసం ప్రయత్నించి పెవిలియన్ చేరాడు. ఇటు ఫీల్డింగ్‌లోనూ ఏమాత్రం ఆకట్టుకోలేదు. పాండ్యా చాలా మంచి ఫీల్డర్ కూడా. అలాంటి ప్లేయర్ స్థానాన్ని భర్తీ చేయడంలో సూర్య విఫలమయ్యాడనే చెప్పాలి. పాండ్యా పేస్ ఆల్ రౌండర్ కాబట్టి అతడు జట్టులో ఉంటే మరో స్పిన్నర్‌ను తీసుకునే అవకాశం టీమిండియాకు ఉంటుంది. పాండ్యా లేకపోతే జట్టులో పేసర్ కొరత ఏర్పడుతుంది. దాంతో మరో పేసర్‌ని తీసుకోవాల్సి వస్తుంది. శార్దూల్, షమీ ఇద్దరిలో ఎవర్ని తీసుకున్నా.. స్పిన్ విభాగాన్ని పటిష్టం చేసుకోవడం కష్టంగా మారుతుంది. అలా కాకుండా స్పిన్నర్‌ను తీసుకుంటే పేస్ బౌలింగ్ పదును తగ్గుతుంది.

కొడంగల్‌లో రోడ్డెక్కిన కర్నాటక రైతులు

కొండగల్, అక్టోబర్ 26 (సమ సమాజం): కర్నాటకలో కరెంటు కోతలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి షాక్ కొడుతోంది. ఇప్పుడు టీ పీసీసీ చీఫ్ రేవంత్ ఇలాకాలో కర్నాటక రైతులు ఆందోళన చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో కర్నాటక రైతులు ఆందోళన చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మొద్దంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు గ్యారంటీలను నమ్మి ఓట్లేసి మోసపోయామని రైతులు చెప్పారు. ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని ఆలోచించి ఓట్లు వేయాలని కర్నాటక రైతులు సూచించారు. తమ ప్రాంతంలో రేవంత్ రెడ్డి వచ్చి ప్రచారం నిర్వహించారని అందుకే తాము ఇక్కడ ప్రచారం చేస్తున్నామన్నారు వాళ్లు. ఇక నిన్న గద్వాలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేశారు కర్నాటక రైతులు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో నిరసనకు దిగారు. తమ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. కేవలం 3 నుంచి 4 గంటలు మాత్రమే కరెంటు ఇస్తోందని..దాంతో పంటలు ఎండిపోతున్నాయంటున్నారు. అదే పార్టీ ఇప్పుడు తెలంగాణలో ఆరు గ్యారెంటీలతో మరోసారి మోసం చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆ పార్టీని నమ్మి మోసపోవద్దంటూ నినాదాలు చేశారు కర్నాటక రైతులు. ఇప్పుడు ఇదే బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారింది. కర్నాటక రైతుల ఆందోళనతో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ షురూ చేసింది. కాంగ్రెస్ ఇచ్చే హామీల అమలుకు సాక్ష్యం కర్నాటక రైతుల ఆందోళన అంటూ గులాబీ నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణలో కూడా పరిస్థితి ఇలాగే అవుతుందంటోంది బీఆర్ఎస్.

కెసీఆర్ దమ్ము ఏంటో దేశమంతా చూసింది

(మొదటి పేజీ తరువాయి) **మునుగోడు/అచ్చంపేట, అక్టోబర్ 26 (సమ సమాజం):** ఈ ఎన్నికల్లో కూడా ఉపఎన్నికల్లో చూపిన చైతన్యాన్ని మునుగోడు ప్రజలు చూపించాలని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్? కోరారు. పూటకో పార్టీ మారే వాళ్లకు సిద్ధాంతాలు ఉండవని అన్నారు. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలోని బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్? పాల్గొని.. ప్రసంగించారు. ఆనాడు ఉపఎన్నికలో మునుగోడు నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కూడా ఉపఎన్నికల్లో చూపిన చైతన్యాన్ని.. మునుగోడు ప్రజలు మరోసారి చూపించాలని కోరారు. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలోని బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభ లో కేసీఆర్? పాల్గొని.. ప్రసంగించారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్? పార్టీ ఫ్లోరైడ్? సమస్యను పరిష్కరించలేదని సీఎం కేసీఆర్? అన్నారు. కానీ పదేళ్లలో ఆ సమస్యను పూర్తిస్థాయిలో మిషన్? భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ నీళ్లు ఇచ్చి రూపుమాపామని గుర్తు చేశారు. డబ్బు మదంతో పనిచేసే వాళ్లకు బుద్ధి చెప్పాలని కోరారు. 24 గంటల కరెంటు ఇస్తున్నది.. ఎవరో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఆఖరికీ ప్రధాని రాష్ట్రం గుజరాత్?లో కూడా 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. చివరికీ ఈ ఏడాదే అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో అప్పుడే కరెంటు కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఆనాడు ఎన్నికల్లో కాంగ్రెస్?.. 20 గంటల కరెంటు ఇస్తామని అక్కడి ప్రజలను మోసం చేసింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఐదు గంటలే విద్యుత్? ఇస్తున్నారు. ఇవాళ కర్ణాటక రైతులు వచ్చి గద్వాల, కొడంగల్?లో ధర్నాలు చేస్తున్నారన్నారు. బీజేపీ వాళు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను తీసుకువచ్చి.. ఇక్కడ దించుతుంది.. అక్కడ వారికే దిక్కులేదు కానీ ఇక్కడకు వస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో 3 కోట్ల టన్నుల వరి పండుతోందని సీఎం కేసీఆర్? వివరించారు. రాష్ట్రంలో రేషన్? కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి అయితే శివన్నగూడెం ప్రాజెక్టుకు నీళ్లు వస్తాయని చెప్పారు. అదే జరిగితే మునుగోడు నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. ఈసారి ఎన్నికలో కూడా ఉపఎన్నికలో చూపిన చైతన్యాన్ని మునుగోడు ప్రజలు మరోసారి చూపించాలని కోరారు. చైతన్యవంతులైన నల్గొండ ప్రజలు ధన జేహోర్?లను తరిమి కొట్టాలని ఈ సందర్భంగా కోరారు. రైతు బంధు అనే పథకానికి ఆద్యుడు కేసీఆర్?.. ఈసారి రైతుబంధును దశలవారీగా రూ.16 వేలకు పెంచుతామని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్? అన్నారు.కేసీఆర్? దమ్ము ఏంటో దేశమంతా చూసిందని.. కొత్తగా చూపాల్సిన అవసరం లేదని తెలిపారు. మహబూబ్?నగర్?లోని అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. కేసీఆర్? దమ్ము ఏంటో దేశమంతా చూసిందని.. కొత్తగా చూపాల్సిన అవసరం లేదని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్? అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గెలిస్తేనే.. అందరి జీవితాలు బాగుపడతాయని తెలిపారు. మహబూబ్?నగర్? జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభ లో ముఖ్యమంత్రి కేసీఆర్? పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం చేస్తూ.. కాంగ్రెస్? పార్టీపై విమర్శలు చేశారు. తెలంగాణ ప్రయాణం పదో సంవత్సరంలో ఎన్నికలు వచ్చాయని.. కానీ అంతకంటే ముందే 24 ఏళ్ల క్రితమే తాను ఒంటరిగానే ప్రయాణం ప్రారంభించానని బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్? పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తాను పోరాడుతున్నప్పుడు ఈ నేతలంతా ఎవరి కాళ్ల దగ్గర ఉన్నారో

తెలియదన్నారు. ఇప్పుడు తెలంగాణ కోసం తన పోరాటం అయిపోయిందని.. ఇక చేయాల్సింది ప్రజలేనని హితవు పలికారు. "కొందరు నాయకులు కొడంగల్?కు రా.. గాంధీ బొమ్మ దగ్గరకు రా.. అని సవాల్? విసురుతున్నారు. రైతుబంధు అనే పథకానికి ఆద్యుడు కేసీఆర్?. రైతుబంధును దశలవారీగా రూ.16 వేలకు పెంచుతాం. అచ్చంపేట నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరు ఇస్తాం. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్? నేతలు 109 కేసులు వేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్?కు పేరు వస్తుందనే కేసులు వేసి అడ్డుకుంటున్నారు. ఎవరు గెలిస్తే.. తెలంగాణ ముందుకు వెళ్తుందో వారినే గెలిపించాలి. ఉన్న తెలంగాణను పోగొట్టిందే కాంగ్రెస్?. తెలంగాణ ఇస్తామని 2004లో ప్రకటించి.. 2014లో ఇచ్చారు. రైతు భూమి మీద రైతుకే అధికారం ఉండాలని ధరణి తీసుకువచ్చాము. ధరణి ఉండడం వల్ల రైతు బంధు, ధాన్యం డబ్బులు వేగంగా వస్తున్నాయి. ఎవరి పైరవీలు లేకుండా 15 నిమిషాల్లో భూములు రిజిస్ట్రేషన్? జరుగుతోంది. ధరణి రద్దు చేస్తే పదేళ్ల క్రితం తెలంగాణ ఎలా ఉండేదో ప్రజలు గుర్తు చేసుకోవాలని సీఎం కేసీఆర్? చెప్పారు. సరిపడా కరెంటు లేక, తాగునీరు, సాగునీరు లేక ఎన్నో కష్టాలు పడ్డామన్నారు. పాలమూరు జిల్లాలో గతంలో గంజి, అంబలి కేంద్రాలు ఉండేవని గుర్తు చేశారు. ఇక్కడి ప్రజలు ముంబయికి వలస పోయినప్పుడు ఎవరైనా వచ్చారా అంటూ ప్రశ్నించారు. కానీ ఇప్పుడు దేశం మొత్తంలో 24 గంటల కరెంటును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని సగర్వంగా చెప్పుకున్నారు. అయితే 24 గంటలు రాష్ట్రంలో కరెంటు ఇస్తే.. కాంగ్రెస్?ను వీడి బీఆర్?ఎస్? కండువా కప్పుకుంటానని ఆనాడు జానారెడ్డి సవాల్? విసిరారని గుర్తు చేశారు. 24 గంటల కరెంటు ఇచ్చి చూపించాక వారి సవాల్? ఏమైందని అన్నారు. ఇంటింటికీ నల్లనీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణేనని అన్నారు. 60 లక్షల టన్నుల ధాన్యం పండే తెలంగాణ.. ఇవాళ 3 కోట్ల టన్నులు పండిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడు దేశానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని సీఎం కేసీఆర్? ఆనందించారు. వీటితో కేసీఆర్? దమ్ము ఏంటో దేశమంతా చూసిందని.. కొత్తగా చూపాల్సిన అవసరం ఏమీ లేదన్నారు.

పాఠ్య పుస్తకాలలో ఇక ఇండియా ఉండదు!

(మొదటి పేజీ తరువాయి) 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' బదులు 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా పేర్కొన్న సంగతి తెలిసిందే. సదస్సులో మోడీ నామఫలకంలోనూ ఇండియా స్థానంలో భారత్ అని ఉంది. పాఠ్యపుస్తకాల్లో హిందూ విజయాలకు ప్రముఖ స్థానం ఇవ్వాలని తమ కమిటీ పేర్కొందని ఇసాక్ తెలిపారు. 'పాఠ్యపుస్తకాల్లో ఎక్కువగా మన వైఫల్యాలనే ప్రస్తావించారు. మొగలులు, సుల్తానులపై మన విజయాలను పొందుపరచలేదు. చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలుగా విభజించి భారత్ చీకట్లో ఉన్నట్లు బ్రిటిషర్లు చూపించారు. దేశ శాస్త్ర విజ్ఞానాన్ని, ప్రగతిని విస్మరించారు. అందుకే మధ్య, ఆధునిక యుగాలతో పాటు.. భారత్ చరిత్రలో సంప్రదాయ యుగాన్ని కూడా విద్యార్థులకు నేర్పాలని సూచించాం' అని ఇసాక్ చెప్పారు. భారత చరిత్ర పరిశోధన మండలి(ఐసీహెచ్ఆర్)లోనూ ఇసాక్ సభ్యుడిగా ఉన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ సిఫార్సులను విపక్ష 'ఇండియా' కూటమి వ్యతిరేకించింది. చరిత్రను భాజపా తిరగరాయాలని అనుకుంటోందని అందుకే.. ఇలాంటి చర్యలు పాల్పడుతోందని విమర్శించింది.

ఓట్ల కోసం కాంగ్రెస్ నీచరాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి) రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి, ఈటల రాజేందర్ గజ్వేల్‌లో పోటీ చేసిన తమ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని ఆమె స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఎన్నికలు రాహుల్ గాంధీ, రైతులకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని కవిత పేర్కొన్నారు. రైతుబంధు ఆపాలన్న కాంగ్రెస్ పార్టీకి రైతులు తగినబుద్ధి చెప్తారన్నారు. పేదలకు రేషన్ బియ్యం, ఆసరా పెన్షన్లు, బీడీ పెన్షన్లు, మిషన్ భగీరథ తాగునీరు, ఇండ్లకు, పరిశ్రమలకు 24 గంటల కరెంట్, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి.. ఈ పథకాలన్నింటినీ ఎన్నికల కోడ్ పేరు చెప్పి ఆపేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందా..? దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.తెలంగాణ వచ్చిన తర్వాతనే కరెంట్ వచ్చింది కదా.. కాంగ్రెస్ వాళ్ల ఇండ్లకు కూడా కరెంట్ ఆపాల్సిన అవసరం ఉందన్నారు కవిత. బీజేపీ లాగా పేర్లు మార్చి పథకాలు

పెట్టడం లేదన్నారు. యూపీఎస్సీ తరహా జాబ్ క్యాలెండర్ అనే కాంగ్రెస్ హామీ.. ఎన్నికల హామీ మాత్రమే అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని కవిత ధ్వజమెత్తారు. 2010లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బీసీలను చేర్చకుండా బీసీలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు.

రైతుబంధు పాతరేసే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి : మంత్రి కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి) ఆపెయ్యమంటరేమో?.. అందులో కూడా కేసీఆరే కనిపిస్తుడు కదా?. కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైపోయింది. అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరు. అన్నదాతల పొట్టకొట్టే.. కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి

పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోలుకట్ చేయడం పక్కా. ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నరు. తెలంగాణ రైతులకు కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

కర్ణాటకలో ప్రముఖుల మెడకు 'పులిగోరు' ఉచ్చు

(మొదటి పేజీ తరువాయి) ఇందులో నటుడు దర్శన్, జేడీఎస్ నేత నిఖిల్ కుమార స్వామి, భాజపా రాజ్యసభ ఎంపీ జగ్గేశ్, నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్, జ్యోతిష్యుడు వినయ్ గురూజీ తదితరులకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో అటవీ శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సంతోష్ అరెస్ట్ అనంతరం.. ఎంపీ జగ్గేశ్ రెండేళ్ల క్రితం ఇచ్చిన ఇంటర్వ్యూ ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. అందులో జగ్గేశ్ పులిగోరు ధరించి కనిపించారు. తన 20వ పుట్టినరోజు సందర్భంగా తల్లి తనకు గిఫ్ట్‌గా ఇచ్చారని చెప్పారు. పులిలా పెరగాలన్న ఉద్దేశంతో తనకు ఈ పులిగోరును ఇచ్చారని ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వైరల్ వీడియోపై ఇప్పటి వరకు ఎంపీ స్పందించలేదు. మరోవైపు తాను ధరించినది నకిలీ పులిగోరు అని నిఖిల్ కుమార స్వా మి వివరణ ఇచ్చారు. వివాహ సమయంలో ఎవరో తనకు బహుమతిగా ఇచ్చారని పేర్కొన్నారు. కావాలంటే అధికారులు తనిఖీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరో వైపు సోషల్‌మీడియాలో వస్తున్న వీడి యోలు, చిత్రాలపై అటవీ అధికారులు చర్యలు మొదలుపెట్టారు. కన్నడ నటుడు దర్శన్ ఇంట్లో అటవీ అధికారులు సోదాలు నిర్వహించారు. మరికొందరి సెలబ్రిటీల ఇళ్లలోనూ సోదాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 వ్యతిరేకంగా ఎవరైనా అటువంటివి ధరించినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని అటవీ అధికారులు హెచ్చరిస్తున్నారు. నేరానికి పాల్పడితే ఎంతటి వారిపైనా ఉపేక్షించేది లేదని కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖంద్రే తెలిపారు.

రూ.22,303 కోట్ల ఎరువుల సబ్సిడీకి కేంద్రం ఆమోదం

(మొదటి పేజీ తరువాయి) సమాచార ప్రసారాల మంత్రి అనురాగ్ ఠాకూ ర్ బుధవారం విలేకరులకు వివరించారు. ఫాస్పరస్, పొటాసియం ఎరువులకు సంబంధించి ఈ రబీ సీజన్‌కు ఖరారు చేసిన పౌష్టిక ప్రాతిపదిక పదార్థాలపై సబ్సిడీ (ఎన్‌బిఎస్) ధరలు ఈ ఏడాది అక్టోబ ర్ 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకూ సాగుతాయని మంత్రి వెల్లడించారు. రైతాంగానికి అందుబాటు ధరలలో అవసరమైన రీతిలో ఎరువులు దొరికేలా చూస్తారని చెప్పారు. మే నెలలో కేంద్ర కేబినెట్ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువులపై సబ్సిడీని రూ 38,000 కోట్లుగా ఖరారు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో మాదిరిగానే ఇప్పుడు కూడా 50 కిలోల డిఎపి ఎరువు బస్తా రూ 1,350గా ఉంటుందని వివరించారు. ఇక ఎన్‌పికె ప్రతి సంచీ ధర రూ 1470గా ఉంటుంది. కాగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్పి) ధర బ్యాగుకు రూ 500గా ఉంటుంది. మ్యురియేట్ ఆఫ్ పోటా ష్ ధర బ్యాగుకు ఇంతకు ముందు రూ 1700 ఉండగా దీనిని స్వల్పంగా తగ్గించి రూ 1655గా ఖరా రు చేశారు. కేంద్ర కేబినెట్ ఉత్తరాఖండ్‌కు సంబంధించి మరో నిర్ణయానికి పారదలల ఉపయుక్త ప్రాజెక్టులోకి చేర్చారు. ఈ ప్రాజెక్టుకు రూ 2584 ఖర్చవుతుంది.

బిజెపి నుంచి పెరుగుతున్న నిష్క్రమణలు

(మొదటి పేజీ తరువాయి) నేతలు బీజేపీకి 'రాంరాం' చెప్పేశారు. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా తన నిష్క్రమణపై స్పష్టతనివ్వగా.. ఆ బాటలోనే విజయశాంతి కూడా ఉన్నారనే ప్రచారం జరుగు తోంది. ఎన్నికల వేళ నిష్క్రమణలే తప్ప.. చేరికల్లేకపోవడంతో బీజేపీలో సంక్షోభం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్.. పవన్ కల్యాణ్‌ను కలిసి తెలంగాణలో బీజేపీకి మద్దతివ్వాలని కోరిన సంగతి తెలిసిందే. జనసేనతో పొత్తుతో ముందుకు వెళతామని ఎంపి లక్ష్మణ్ కూడా ఇప్పటికే ప్రకటించారు. అటు తెలంగాణలో పోటీ చేయాలని జనసేన కూడా రెడీగా ఉన్నట్లు ప్రకటించడంతో.. ఇక రెండు పార్టీల మధ్య పొత్తు ఖాయం అనుకోవాల్సిందే. బీజేపీ అధిష్ఠానం నుంచి జనసేన నేత పవన్ కళ్యాణ్ కు పిలుపు రావడంతో హుటాహుటిన ప్రత్యేక విమానంలో పవన్ కళ్యాణ్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అందులో ఖమ్మం, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి వంటి నియోజకవర్గాల విషయంలో బీజేపీ అధిష్ఠానం సుముఖంగా ఉన్నా.. ఆయా స్థానాల్లో అసంతృప్తులు కొత్త తంటాలను తెచ్చిపెడతారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. బిజెపి, జనసేనల పొత్తు కేవలం బిఆర్ఎస్‌కు మేలుచేసేదిగా, కాంగ్రెస్‌ను నిలువరించే చర్య అని, కాంగ్రెస్ గెలుపు ఖాయంతో బిజెపి ఇలాంటి ఎత్తులు వేస్తోందని పిసిసి చీఫ్ రేవంత్ ఆరోపిస్తున్నారు. బిజెపి వారు ఎంతగా బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపితే..కాంగ్రెస్ అంత బలంగా మరింత ముందుకు వెళుతుందని అన్నారు. భారత ఎన్నికల చరిత్రలోనే.. అత్యంత ఖరీదైన పోలింగ్‌గా మునుగోడు ఉప ఎన్నిక ఖ్యాతి గడించింది. తొలిజాబితా పై అసంతృప్తులు పెరుగుతుండడం, పార్టీలోంచి నిష్క్రమణలే తప్ప.. చేరికల్లేకపోవడం వంటి పరిణామాలు అధిష్ఠానానికి శిరోభారంగా మారుతున్నాయి. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అంబర్‌పేట నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. అయితే.. తొలిజాబితాలో ఆయన పేరు లేకపోవడంతో.. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకే ఆయన మొగ్గుచూపుతున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. శాసనసభ ఎన్నికల్లో గెలుపోటములను పక్కనపెడితే.. ఇప్పు డు చేసే ఖర్చుకు తోడు.. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఖర్చు తప్పదనే భావనతో వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పు అనుకూలంగా ఉంటే అప్పుడు లోక్‌సభపై దృష్టి పెట్టవచ్చని భావిస్తున్నారు. నిజానికి బండి సంజయ్ కూడా లోక్‌సభకే మొగ్గుచూపి.. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తిరిగి ప్రచారం చేయాలని భావించారు. అయితే.. తొలి జాబితాలో బండి సంజయ్ పేరును కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి ప్రతిపాదించ డంతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. సంగారెడ్డిలో దేశ్‌పాండే, హుస్నాబాద్‌లో బొమ్మ శ్రీరామ్ పేర్లతోపాటు.. నారాయణ్‌ఖేడ్, పలు ఉత్తర తెలంగాణ నియోజకవర్గాల్లో బండి సంజయ్ సూచించిన పేర్లను బీజేపీ అధిష్ఠానం తొలిజాబితాలో పరిగణనలోకి తీసుకోలేదు. దీన్ని బండి సంజయ్ అవమానంగా భావిస్తున్నారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి.

బిఆర్ఎస్‌వి నీచమైన రాజకీయాలు : ఈటల రాజేందర్

(మొదటి పేజీ తరువాయి) చేసుకోవాలి.. ప్రచారం చేసుకోవాలి.. కాని ఇతరుల మీటింగులను అడ్డుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన పనే హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ ఆచరించిందని తెలిపారు. గజ్వేల్‌లోనూ అదే పని చేస్తున్నదన్నారు. ఇప్పటి వరకు తమకున్న సమాచారం మేరకు గజ్వేల్‌లో తమ మీటింగ్‌కు ప్రజలు రాకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని వ్యాఖ్యలు చేశారు. గ్రామాల్లో దావత్‌లు ఇవ్వడం, డబ్బులు ఇస్తామని ప్రలోభాలు పెడుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఇవన్నీ కుట్రలు, కుతంత్రాలు హుజురాబాద్‌లో కూడా చేశారని.. మళ్ళీ ఇక్కడ చేస్తున్నారన్నారు. వారి కుట్రలను, ప్రలోభాలను, అడ్డగోలుగా డబ్బుల పంపిణీ అధిగమించి హుజురాబాద్‌లో ఎలాగైతే విజయం సాధించామో అలాగే ఇక్కడా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మన కడుపుకొట్టి, నోరు కొ